# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 18-08-2023

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-08-18 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-08-19 | 2023-08-20 | 2023-08-21 | 2023-08-22 | 2023-08-23 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 1.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 35.2 | 34.8 | 35.4 | 35.3 | 35.5 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 25.0 | 24.7 | 25.2 | 24.8 | 24.3 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 77 | 75 | 79 | 80 | 76 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 58 | 52 | 54 | 51 | 53 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6 | 8 | 6 | 8 | 10 |
| గాలి దిశ (డిగ్రీ) | 270 | 280 | 270 | 270 | 230 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 3 | 4 | 4 | 4 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 34-36 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగ పూత దశలో వుండి, నీటి వసతి వుండి బెట్ట పరిస్థితి నెలకొన్న చోట తప్పనిసరిగా ఒక తడి ఇవ్వవలెను.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

జులైలో వేరుశనగ విత్తని రైతులు ప్రత్యామ్నాయ పంటలైన సజ్జ, కంది, ఆముదము, కొర్ర, అనప వంటి పంటలను విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • వరి నాట్లు విత్తిన 3-5 రోజుల లోపల కలుపు నివారణగా పైరజోసల్ఫ్యూరాన్ఇథైల్ 10% WP పొడి మందును ఎకరాకు 80-100 గ్రా. చొప్పున 20 కిలోల ఇసుకలో కలిపి వెదజల్లుకోవాలి. |
| వేరుశనగ | • ప్రస్తుతం పూత దశలో ఉన్న వేరుశనగ పంటలో అంతరకృషి చేపట్టి ఎకరాకు 200 కిలోల చొ.న. జిప్సంమొక్క వరుసల మధ్య చాళ్లలో వేసుకోవాలి. • ప్రస్తుతం వేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణగా కార్బెండిజెం + మాన్కోజెబ్ 3 గ్రా./లీ. (లేక) కార్బెండిజెం 1 గ్రా./లీ. + మాన్కోజెబ్ 2.5 గ్రా./లీ. నీటిలో కలిపి మొక్కంతా తడిచేటట్లు పిచికారి చేయాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| మైజ్ | • ప్రస్తుతం మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఫిరమోన్ ఎరలు ఎకరాకు 10 చొప్పున అమర్చుకొని బుట్టకు 10 పురుగులు కనిపించిన వెంటనే నివారణగా • బాల్య దశలో ఉన్న మొక్కలపై మొదటి మరియు రెండవ దశ లార్వాల నివారణగా వేప నూనె 5 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కొరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |